డబుల్ బెడ్రూం ఇండ్లు.. ఆత్మగౌరవ సౌధాలు

- సీఎం కేసీఆర్ అంటేనే నమ్మకం, విశ్వాసం
- డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీలో మంత్రులు
- సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామన్న లబ్ధిదారులు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): గత ప్రభుత్వాలు అగ్గిపెట్టలాంటి డబ్బా ఇండ్లను నిరుపేదలకు ఇచ్చి చేతులు దులుపుకున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించేలా డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించారు. అవి పేదల ఆత్మగౌరవ సౌధాలుగా నిలుస్తున్నాయి. ఇప్పటికే వీటి పంపిణీ ప్రారంభమైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో విడతలవారీగా డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ ప్రారంభం కాగా, గురువారం మరో ఏడు ప్రాంతాల్లో 17,676 ఇండ్లను మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, నాయకులు పంపిణీ చేశారు. పట్టాలు అందుకున్న లబ్ధిదారులు వాటిని చూసి మురిసిపోయారు. తాము డబుల్ బెడ్రూం ఇంటిలో ఉంటామని కలలో కూడా అనుకోలేదని, సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు.

పేదల గుండెల్లో కేసీఆర్ నిలిచిపోయారు

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం గడపగడపకు అందుతున్నదని, డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీతో పేదల గుండెల్లో సీఎం కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ పరిధి దుండిగల్ గ్రామంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంభీపూర్‌రాజులతో కలిసి కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, సనత్‌నగర్, కంటోన్మెంట్(సికింద్రాబాద్) నియోజకవర్గాల నుంచి 2,550 మంది లబ్ధిదారులకు మంత్రి పట్టాలు అందించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసి గోల్డెన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే సాధ్యమైందని ప్రశంసించారు.

ప్రపంచస్థాయి వసతులతో

ప్రపంచస్థాయి వసతులతో తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి తెలిపారు. తూముకుంట మున్సిపాలిటీలో జీహెచ్ఎంసీ నిర్మించిన 1548 డబుల్ బెడ్రూం ఇండ్లను గురువారం ప్రారంభించి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి పట్టాలు పంపిణీ చేశారు. తూంకుంటలో నిర్మించిన 1548 ఇండ్లలో ముషీరాబాద్ నియోజకవర్గంలో 405, అంబర్‌పేట్‌లో 561, సికింద్రాబాద్‌లో 582మందికి కేటాయించినట్టు తెలిపారు.

కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా ఆశీర్వదించండి

ఎన్నికల వస్తున్నాయని జనంలోకి వచ్చి బూటకపు వాగ్దానాలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దని, వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం సంగారెడ్డి జిల్లాలోని కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీని గాంధీ ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ఎనిమిది నియోజవకర్గాలకు చెందిన 7241 మందికి ఇండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ను మూడోసారి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి పారదర్శకంగా పేదలకు పంపిణీ చేస్తున్నట్టు వివరించారు.

బంజారాహిల్స్‌లోని ఇండ్లకంటే బాగున్నాయి

సీఎం కేసీఆర్ చేపట్టిన ప్రతి అభివృద్ధి పథకం చరిత్ర సృష్టించేలా ఉందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మురహరిపల్లిలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి గురువారం మంత్రి డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. ప్రతిఒక్కరికి సొంతింటికలను సాకరం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన అందరికీ ఇస్తామని, ఆన్‌లైన్ విధానం ద్వారా ఇంటి ఫ్లోర్‌ను కేటాయిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎలాంటి అవకతవకలు, రాజకీయాలు, పైరవీలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా ఎంపిక చేస్తున్నట్టు తెలిపారు. ఇండ్లు పొందిన ప్రతిఒక్కరూ అదృష్టవంతులని.. లిఫ్ట్, నీటి సదుపాయంతో పాటు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నట్టు వివరించారు. మురహరిపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు బంజారాహిల్స్, హైటెక్‌సిటీలో ఉన్న ఇండ్ల కంటే బాగున్నాయని మంత్రి పేర్కొన్నారు.

కాంగ్రెస్,బీజేపీ నేతలకు నిద్రపట్టడం లేదు..

సంగారెడ్డి జిల్లా కొల్లూరు టౌన్‌షిప్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో బంజారాహిల్స్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సుపరిపాలనతో కాంగ్రెస్, బీజేపీ నేతలకు నిద్రపట్టడం లేదని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు చూసి ఇతర రాష్ట్రాల సీఎంలు కూడా ఆశ్చర్యపోతున్నట్టు పేర్కొన్నారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్, బీజేపీ నాయకులు అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలను తప్పదోవ పట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వంద సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల కోసం పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా గెలిపించాలని ప్రజలను కోరారు.

పేదలకు దసరా కానుక

పేదలకు దసరా కానుకగా సీఎం కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చారని, ఇండ్ల నిర్మాణంతో వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి స్వప్నం సాకారమైందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ నియోజక వర్గంలోని కొర్రెముల (వెంకటాపురం)లో 6 ఎకరాల్లో నిర్మించిన 800 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించి అక్కడే ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ.. లబ్ధిదారులపై ఒక్క రూపాయి భారం లేకుండా అన్ని రకాల సౌకర్యాలతో ఇండ్లను నిర్మించి ఉచితంగానే ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలన్న సీఎం కేసీఆర్ సంకల్పంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు.

బిడ్డలకు తండ్రి కట్టి ఇచ్చినట్టే

పేద, మధ్యతరగతి ప్రజల కలలను సాకారం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశంసించారు. ఉప్పల్ నియోజకవర్గం హెచ్‌బీ కాలనీ చైతన్యనగర్‌లో గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి సబిత డబుల్ బెడ్రూం ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల కోసం నిత్యం శ్రమించే సీఎం కేసీఆర్‌పై ప్రజలకు నమ్మకం, విశ్వాసం ఉన్నాయని పేర్కొన్నారు. సీఎం తప్పకుండా ఇండ్లు నిర్మించి ఇస్తాడనే నమ్మకం, విశ్వాసం ఉండడం వల్లే దరఖాస్తు చేసి ఇన్ని రోజులైనా ప్రజలు రసీదులను జాగ్రత్తగా పెట్టుకున్నారని పేర్కొన్నారు. బిడ్డలకు తండ్రి ఇల్లు కట్టి ఇచ్చినట్టే కేసీఆర్ పేదలకు ఇండ్లు కట్టించి ఇచ్చారని మంత్రి సబిత తెలిపారు.

ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దు

పెబ్బేరు, అక్టోబర్ 5 : ఎన్నికల ముందు ప్రతిపక్ష నాయకులు చెప్పే మాయమాటలు నమ్మొద్దని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి.. అమలు చేస్తున్న సంక్షేమంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రజల బాగోగులను పట్టించుకుంటున్న సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. గురువారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో 28 అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పెబ్బేరులో 162, గుమ్మడంలో వంద మందికి డబుల్ ఇండ్లు, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఐదేండ్లలో వనపర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకంతో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఆయన కొనియాడారు.

పేదల ఆత్మగౌరవ ప్రతీక

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): డబుల్ బెడ్రూం ఇండ్లు పేదల ఆత్మగౌరవ ప్రతీక అని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దముద్దునూరులో డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ఇప్పటివరకు పేదల సంక్షేమం కోసం ఏ ప్రభుత్వం ఇంతలా కృషి చేయలేదని చెప్పారు. గతంలో పిట్టగూళ్ల లాంటి ఇండ్లు నిర్మించిన కాంగ్రెస్‌కు భిన్నంగా సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. పేదలందరికీ సొంతిల్లు ఉండాలనేదే సీఎం కేసీఆర్ లక్ష్యమని చెప్పారు.

70 వేల ఇండ్లు అందించాం

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలో మూడోవిడత 2845 డబుల్ బెడ్రూం ఇండ్లను ఉప్పల్, అంబర్‌పేట్, యాకత్‌పురా అసెంబ్లీ నియోజకవర్గాల నిరుపేద లబ్ధిదారులకు అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధునాతన సౌకర్యాలతో డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే 70 వేల ఇండ్లను పూర్తిచేసి పేదలకు అందించినట్టు తెలిపారు.

2030 వరకు జీవవైవిధ్య పరిరక్షణకు కార్యాచరణ

- రాష్ట్ర జీవవైవిధ్య మండలి చైర్మన్ డాక్టర్ రజత్‌కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో వచ్చే 2030 వరకు జీవవైవిధ్య పరిరక్షణ, అవగాహన, పరిశోధనలపై దృష్టి కేంద్రీకరించినట్టు రాష్ట్ర జీవవైవిధ్య మండలి చైర్మన్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ రజత్‌కుమార్ వెల్లడించారు. గురువారం హైదరాబాద్ కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో జరిగిన సమావేశంలో జీవవైవిధ్య వ్యూహం, కార్యాచరణ ప్రణాళికను ఆయన విడుదల చేశారు. దేశంలో జీవవైవిధ్య కార్యాచరణ ప్రణాళికను విడుదల చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందిందని రజత్‌కుమార్ తెలిపారు. సెంటర్ ఫర్ ఇన్నోవేషన్స్ ఇన్ పబ్లిక్ సిస్టమ్స్ (సీఐపీఎస్)తోపాటు అనేక మంది వాటాదారులతో సంప్రదింపులు జరిపి ఈ కార్యాచరణను రూపొందించినట్టు చెప్పారు. అటవీ, వ్యవసాయం, నీటిపారుదల, పశుసంవర్ధక, మత్స్యశాఖ వంటి శాఖల కృషిని లెక్కించేందుకు బయోఫిన్ వంటి సాధనాలను ఉపయోగించినట్టు వివరించారు. సీఐపీఎస్ డైరెక్టర్ డాక్టర్ వల్లి మాణికం కార్యాచరణ ప్రణాళిక గురించి వివరించారు. కార్యక్రమంలో నేషనల్ బయో డైవర్సిటీ అథారిటీ చైర్‌పర్సన్ సీ అచలేందర్‌రెడ్డి, యూఎన్‌డీపీ ప్రొఫెసర్ సునీల్ పడాలే, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం వీసీ ఎం విజ్జులత పాల్గొన్నారు.

జెన్‌కోలో 399 పోస్టులకు నోటిఫికేషన్

- అసిస్టెంట్ ఇంజినీర్, కెమిస్ట్ పోస్టుల భర్తీ
- 29 వరకు దరఖాస్తుల ప్రక్రియ

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): జెన్‌కోలో 399 పోస్టుల భర్తీకి గురువారం నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. ఇందులో 339 అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు కాగా, మరో 60 కెమిస్ట్ పోస్టులు ఉన్నాయి. లిమిటెడ్ రిక్రూట్‌మెంట్, జనరల్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో పోస్టులను భర్తీ చేస్తారు. రెండు విభాగాలకు ఈ నెల 7 నుంచి 29 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తారు. డిసెంబర్ 3న పరీక్ష నిర్వహిస్తారు. అసిస్టెంట్ ఇంజినీర్లలో ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులకు డిగ్రీ (బీటెక్) లేదా తత్సమాన అర్హత కలిగిన వారు అర్హులుగా పరిగణించారు. జనరల్ అభ్యర్థులకు పరీక్ష ఫీజు రూ.400, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు రూ.300 చెల్లించాల్సి ఉంటుంది. కెమిస్ట్ పోస్టులకు ఎమ్మెస్సీ కెమిస్ట్రీ లేదా ఎమ్మెస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి. రాష్ట్రంలోని ప్రస్తుత విద్యుత్తు కేంద్రాలతోపాటు కొత్తగా నిర్మిస్తున్న యాదాద్రి, భద్రాద్రి విద్యుత్తు కేంద్రాల అవసరాల నిమిత్తం ఈ పోస్టులను భర్తీ చేయనున్నట్టు జెన్‌కో తెలిపింది. ఎంపికైన ఉద్యోగులు తప్పనిసరిగా విద్యుదుత్పత్తి కేంద్రాల్లోనే పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నది.

విభాగం	పోస్టుల సంఖ్య		
	లిమిటెడ్	జనరల్	మొత్తం
అసిస్టెంట్ ఇంజినీర్			
ఎలక్ట్రికల్	42	145	187
మెకానికల్	3	74	77
ఎలక్ట్రానిక్స్	0	25	25
సివిల్	49	1	50
మొత్తం	94	245	339
కెమిస్ట్	3	57	60

ఎంసీఎఫ్, ఐజేఎంతో ఉమెన్ సేఫ్టీవింగ్ ఎంవోయూ

- ఇదొక చారిత్రక ఒప్పందం: ఏడీజీ శిఖాగోయెల్

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మహిళలు, పిల్లల భద్రత, శ్రేయస్సును పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్... మై చాయిసెస్ ఫౌండేషన్ (ఎంసీఎఫ్), ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (ఐజేఎం) ఎన్జీవోలతో గురువారం చేతులు కలిపింది. ఇప్పటికే ఈ రెండు సంస్థలు దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు సమర్థంగా కృషి చేస్తున్నట్టు ఏడీజీ శిఖాగోయెల్ తెలిపారు. ఈ గొప్ప ఎన్జీవోలతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.

ఒకే ఇంట్లో నలుగురు పోలీసులు

- భార్యాభర్తలకు కానిస్టేబుల్ జాబ్
- మరో కుటుంబంలో ముగ్గురికి
- ఇద్దరు కొడుకులు, కోడలికి కొలువు

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం జమ్లాతండాలో ఒకే ఇంట్లో పోలీసు జాబ్‌కొట్టిన కోడలు, కూతురు, ఇద్దరు కొడుకులతో తల్లిదండ్రులు

సిర్గాపూర్/బయ్యారం/వర్ధన్నపేట/నర్సంపేట రూరల్/చెన్నారావుపేట/నిజాంపేట, అక్టోబర్ 5: రాష్ట్రంలో బుధవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలు కొన్ని కుటుంబాల్లో ముందే దసరా పండుగను తీసుకొచ్చాయి. రెండు కుటుంబంలో నలుగురికి, మరో రెండు కుటుంబంలో ముగ్గురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు దక్కాయి. కొత్తగా వివాహమైన దంపతులు, అన్నదమ్ములు సైతం పోలీస్ కొలువులు సాధించారు.

రెండు కుటుంబాల్లో నలుగురు చొప్పన

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం జమ్లాతండా గ్రామానికి చెందిన మెగావత్ నెహ్రూనాయక్ మారోనిబాయి దంపతుల కుమారులు రమేశ్, సంతోష్, కూతురు రేణుక, కోడలు మలోత్ రోజా కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. సంతోష్, రోజా ఏఆర్ కానిస్టేబుల్‌గా, రమేశ్ టీఎస్‌పీఎస్, రేణుక సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోకల్‌దాస్‌తండాలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బర్దావల్ రాష్ట్రాబాయి, బర్దావల్ మహిందర్, బర్దావల్ రాజేందర్, యశ్వంత్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

ఇద్దరు కొడుకులు, కొడలూ పోలీసే..

మహబూబాబాద్ జిల్లా చింతోనిగుంపు గ్రామానికి చెందిన వంగ సోమనర్సయ్య-మల్లమ్మ ఇద్దరు కొడుకులతోపాటు కోడలు కూడా కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని నందిగామకు చెందిన సంగు లక్ష్మి, దుర్గయ్య దంపతుల ముగ్గురు కుమారులు కొలువులు సాధించారు. కామారెడ్డి మద్నూర్ మండలంలోని శేఖాపూర్‌లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములకు ఉద్యోగాలు వరించాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కడారి గూడెం గ్రామానికి చెందిన కట్కూరి అశోక్‌రెడ్డికి ముగ్గురు కుమారులు లక్ష్మణ్‌రెడ్డి, రాంరెడ్డి, సంపత్ రెడ్డి కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

పలు జంటలకు, అన్నాచెల్లికి ఉద్యోగాలు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేటకు చెందిన పెంతల రాజేందర్-కల్పన దంపతులు సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని జమ్లాతండా జీపీలోని తోల్యా తండాకు చెందిన ఆలుమగలు రాథోడ్ రాజు స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్‌గా, వడిత్య సక్కుబాయి ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డికి చెందిన కొత్తజంట సురేశ్, శిరీష (గురువారం వివాహమైంది) ఖాకీ కొలువులు సాధించారు. సిరికొండ మండలం రావుట్ల గ్రామానికి చెందిన భార్యభర్తలు సుమన్, సౌమ్య, మైలారం గ్రామానికి చెందిన అన్నదమ్ములు గిరిధర్, వాల్మీకి కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికయ్యారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం కమ్మపల్లికి చెందిన చిలువేరు రమ-రవి దంపతులు వ్యవసాయ కూలీలు. వీరికి ముగ్గురు పిల్లలు. రెండో కుమారుడు శ్రీకాంత్ జైల్ కానిస్టేబుల్‌గా, కుమార్తె వినీత సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు.

19 వరకు బాబు రిమాండ్ పొడిగింపు

- బెయిల్, కస్టడీపై నేడు విచారణ

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో అరెస్టయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు రిమాండ్‌ను ఏసీబీ కోర్టు ఈ నెల 19 వరకు పొడిగించింది. ఈ కేసులో రెండోసారి విధించిన రిమాండ్ గురువారంతో ముగియడంతో జైలు అధికారులు ఆయనను వర్చువల్‌గా జడ్జి ముందు హాజరు పరిచారు. జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగించాలంటూ సీఐడీ మెమో దాఖలు చేసింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న కోర్టు చంద్రబాబు రిమాండ్‌ను మరో రెండు వారాలు పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. ఇదే కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్, సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. ఇరుపక్షాల వాదనలు శుక్రవారం మధ్యాహ్నం వింటామని ఏసీబీ కోర్టు వెల్లడించింది. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు.

					పోచయ్య					
			మొత్తం	0.18						
పట్టా భూమి మొత్తం: 31.27 1/2 ఇనాం భూమి మొత్తం 1.09 1/2										
ప్రభుత్వ భూమి/అసైండ్ భూముల వివరములు										
క్ర. సం.	సర్వే నెం.	భూమి స్వభావం	భూమి రకం	భూమి సేకరణ చేయు నిమిత్తం	భూమిపట్టాదారు/అనుభవదారు/ఆసక్తి దారు పేరు మరియు చిరునామా	సరిహద్దులు: తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	విస్తీర్ణం
1	2	3	4	5	6	7	8	9	10	11
1	25	ఖుష్కి	అసైండ్ భూమి	0.03	మద్దూర బోయిన జగన్ తండ్రి శివరామయ్య	వంగభూమా నందరెడ్డి	భాస్కర్‌రెడ్డి	ఉషానోల్ల రాములు	భాస్కర్‌రెడ్డి	
			మొత్తం	0.03						
2	81ఆ/1	ఖుష్కి	అసైండ్ భూమి	2.00	కొర్రుత్తి యెల్లమ్మ భర్త రాములు	గోమారం శివారు	400 కెవి సబ్‌స్టేషన్	హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్	కొర్రుతి రాములు	
3	81ఆ	ఖుష్కి	అసైండ్ భూమి	0.14	కొర్రుత్తి రాములు తండ్రి సత్తయ్య	గోమారం శివారు	400 కెవి సబ్‌స్టేషన్	హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్	కొర్రుతి రాములు	
4	81ఆ/2/1	ఖుష్కి	అసైండ్ భూమి	0.27	పోల్ల వెరుపు స్నేహలత భర్త PY రవి కుమార్	గోమారం శివారు	400 కెవి సబ్‌స్టేషన్	హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్	కొర్రుతి రాములు	
			మొత్తం	3.01						
5	84/70	మెట్ట	అసైండ్ భూమి	0.10	గోలిపల్లి శ్రీయారెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి	గోలిపల్లి స్వరూప	జి. నరసింహారెడ్డి	జి. నరసిం హారెడ్డి	వెరుపు శేకం	
6	84/38/1	మెట్ట	అసైండ్ భూమి	01.25	గోలిపల్లి స్వరూప భర్త రంగారెడ్డి	చిన్నదాంకి పి.లక్ష్మమ్మ	నడకదారి	బి.సురేం దర్‌రెడ్డి	గోలిపల్లి బాలామణి	
7	84/38/2	మెట్ట	అసైండ్ భూమి	01.24	గోలిపల్లి మోహన్‌రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి	చిన్నదాంకి పి.లక్ష్మమ్మ	నడకదారి	బి.సురేం దర్‌రెడ్డి	గోలిపల్లి బాలామణి	
8	84/38/3	మెట్ట	అసైండ్ భూమి	01.25	గోలిపల్లి సత్యనారాయణరెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి	చిన్నదాంకి పి.లక్ష్మమ్మ	నడకదారి	బి.సురేం దర్‌రెడ్డి	గోలిపల్లి బాలామణి	
9	84/16	మెట్ట	అసైండ్ భూమి	1.00	పోతారం నర్సయ్య తండ్రి పోచయ్య	రాములమ్మ	జి.స్వరూప	చిన్నదాంకి పి.లక్ష్మమ్మ	అలేటి సంతోష	
	84/51/ఆ	మెట్ట	అసైండ్ భూమి	0.02						
10	84/39	మెట్ట	అసైండ్ భూమి	1.00	పోతారం లక్ష్మమ్మ భర్త పోచయ్య (పట్టాదారు) చిన్న దాంకి భర్త హత్యా కష్టులో కలరు (అను భవదారు)	పోతారం నర్సింహులు	గోలిపల్లి స్వరూప	గోలిపల్లి స్వరూపం	పోతారం లక్ష్మమ్మ	
11	84/26	మెట్ట	అసైండ్ భూమి	2.05	అలేటి సంతోష్ భర్త మధుసూదన్‌రెడ్డి	400 కెవి సబ్‌స్టేషన్	పోతారం నర్సింహులు	బాలామని	400 కెవి సబ్ స్టేషన్	
12	84/65/22	మెట్ట	అసైండ్ భూమి	0.14	సింగిరెడ్డి శ్రీకృష్ణారెడ్డి తండ్రి యాదం రెడ్డి	జిట్ట వెంకటయ్య	అలేటి సంతోషం	పెంటయ్య	యాదయ్య	
13	84/65/23	మెట్ట	అసైండ్ భూమి	0.13	సింగిరెడ్డి పద్మ రెడ్డి తండ్రి యాదం రెడ్డి	జిట్ట వెంకటయ్య	అలేటి సంతోషం	యాదగిరి	పెంటయ్య	
14	84/65/24	మెట్ట	అసైండ్ భూమి	0.13	సింగిరెడ్డి అంజి రెడ్డి తండ్రి యాదం రెడ్డి	జిట్ట వెంకటయ్య	అలేటి సంతోషం	యాదగిరి	పెంటయ్య	
15	84/34/2	మెట్ట	అసైండ్ భూమి	1.18	అత్తమగారి యాదయ్య తండ్రి పెంటయ్య	జిట్ట వెంకటయ్య	అలేటి సంతోషం	యాదగిరి	400 కెవి సబ్‌స్టేషన్	
16	84/52	మెట్ట	అసైండ్ భూమి	0.21	కొత్తోల పెంటయ్య తండ్రి నర్సయ్య